వైభవంగా హనుమాన్ జయంతి

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు కనుల పండువగా జరిగాయి. కాలనీలు, బస్తీలను కాషాయ తోరణాలతో అలంకరించారు. ఉదయం దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం నిర్వహించిన హనుమాన్ శోభా యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వీధుల్లో అన్నాదానం, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. - కూకట్‌పల్లి


మూసాపేటలో హనుమాన్ శోభాయాత్రలో భక్తులతో మాజీ కార్పొరేటర్ బాబూరావు




బాలానగర్‌లో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవులరవీందర్‌రెడ్డి


బాలాజీనగర్‌లోని సంజీవని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో శ్రీ ఆంజనేయస్వామి


ప్రధాన అర్చకులు రమణ ఆధ్వర్యంలో తమలపాకుల పూజనందుకున్న కూకట్‌పల్లి బాగ్‌అమీర్‌లోని శ్రీబాల ఆంజనేయస్వామి


అల్లాపూర్ ఆర్‌కే సొసైటీ ఆధ్వర్యంలో..


ఎల్లమ్మబండ ఆంజనేయస్వామి ఆలయంలో..


భరత్‌నగర్ కాలనీలోని శివసేన గ్రౌండ్‌లో..


జనతానగర్ ఆంజనేయస్వామి ఆలయంలో..


పల్లపు వేణు ఆధ్వర్యంలో..


భక్తులకు షర్బత్ అందజేస్తున్న ముస్లింలు


వి.రామారావు నగర్‌లో అన్నదానం


ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం


వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత సూరజ్‌కుమార్


ఓల్డ్ బోయిన్‌పల్లిలో పాల్గొన్న నాయకులు

క్లుప్తంగా

విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత



ఆల్విన్‌కాలనీ: ముఖ్యమంత్రి కేటీఆర్ మొదలు పెట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గురువారం బోయినపల్లికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి సిద్ధార్థకు టీఎస్‌టీఎస్‌పీ చైర్మన్ పాటిమీది జగన్‌మోహన్‌రావు ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ జగన్ మోహన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపాడు.

పరామర్శ


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జోసఫ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మోతీనగర్: మూసాపేట డివిజన్ కబీర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె. జోసఫ్ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మాజీ కౌన్సిలర్ సీహెచ్. సత్యనారాయణ, నాగుల సత్యం గంగపుత్ర, కొయ్యాడ రాజ్‌కుమార్, టి.తిరుపతిరావు, మాజిద్‌ఖాన్, రాములు, శ్రీధర్, అంజి, తదితరులు ఉన్నారు.

రఫీక్‌కు పరామర్శ..

అల్లాపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్‌కే రఫీక్ కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ రఫీక్‌ను పరామర్శించి ఆరోగ్య విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మహ్మద్ అబ్దుల్ హమీద్, సలీం తదితరులు ఉన్నారు.

ఈద్గాలో ప్రార్థనలకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం


ఓల్డ్‌బోయిన్‌పల్లిలోని ఈద్గాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: రంజాన్ పర్వదినం రోజు ఈద్గాలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేస్తారు. ఈ మేరకు గురువారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఈద్గాను పరిశీలించారు. సామూహిక ప్రార్థనలకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఇర్ఫాన్, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ ఖాదీర్‌తో పాటు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డివిజన్‌లో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. రామోజు శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికీ వెళ్లి తెలంగాణలో టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నాయకులు భానుప్రసాద్, కొడాలి రవికుమార్, వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు వెంకట్‌రావు, కూకట్‌పల్లి అధ్యక్షుడు వెంకటయ్య, జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, రాంబాబు, నాగేశ్వరరావు, భీమ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నందమూరినగర్, సాయినగర్ కాలనీల్లో నెలకొన్న సమస్యలను గురువారం జలమండలి అధికారులు, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలోని మంజీరా నీరు, డ్రైనేజీ సమస్యపై జలమండలి అధికారులతో పరిశీలించామన్నారు. సమస్యను త్వరలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. నిర్మాణ పనుల విషయంలో ఎక్కడా రాజీపడకుండా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామని తెలిపారు. అదే విధంగా హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రశాంతి, లైన్‌మెన్ సునీల్, జీహెచ్‌ఎంసీ చంటి, వెంకట్‌రావు, యాసిన్, కేఎస్‌వీ ప్రసాద్, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రుణాల దరఖాస్తుల పరిశీలన


వార్డు కార్యాలయంలో రుణాల దరఖాస్తులను పరిశీలిస్తున్న సిబ్బంది

ఓల్డ్‌బోయిన్‌పల్లి: మైనార్టీ లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు జాయింట్ ఐడెంటిఫికేషన్ క్యాంప్‌ను నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌లో అధికారులు పాల్గొని పేద ముస్లింలకు దరఖాస్తుకు అనుమతినిచ్చారు. దరఖాస్తు చేసుకున్న వాటిని జాయింట్ ఐడెంటిఫికేషన్ క్యాంప్ ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అర్హతను బట్టి త్వరలో వారికి రుణాలు మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌ఎంసీ అధికారి మహిపాల్‌రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ స్కీమ్ ద్వారా రుణాల మంజూరు చేస్తామని వెల్లడించారు.

బీఆర్‌ఎస్‌కు త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారు

కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ నేతలు గురువారం కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే బండి సంజయ్‌ని అరెస్టు చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో పేపర్ లీక్‌ను ప్రశ్నిస్తున్నందుకే బండి సంజయ్‌ను అరెస్టు చేశారని అన్నారు. ప్రశ్నించే హక్కు తెలంగాణలో లేదా అని ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎంపీని కారణం చెప్పకుండా అరెస్టు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ చెప్పినట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

◆ కేసీఆర్ ప్రభుత్వం రజాకార్ల ప్రభుత్వాన్ని తలపిస్తోందని పేర్కొన్నారు. పేపర్ లీక్ వ్యవహారంలో ప్రభుత్వ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకు, తప్పుదోవ పట్టించేందుకే సంజయ్‌ను అరెస్ట్ చేశారన్నారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్‌కు కాలం చెల్లిందని ప్రజలు త్వరలోనే ఆ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీజేపీ కన్వీనర్ శ్రీకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఓబీసీ మోర్చా కార్యవర్గస భ్యురాలు దేశబత్తుల సుధారవి, కూకట్‌పల్లి బీజేపీ నేతలు మల్లేష్, వినోద్, సంతోష్, రవి, శేఖర్, జగదీష్, రాములు, శ్రీనివాస్, మహిళా నేతలు వరలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ పాపిరెడ్డినగర్‌కు చెందిన 6మంది ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించారు. రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వం కల్పించిన 5శాతం రాయితీ పొందారు. అందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను గురువారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా నివాసముంటున్న రెగ్యులరైజ్ చేసి వారి జీవితంపై భరోసా కల్పించిన గొప్ప మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు.

'హ్యాపీ విత్ ప్యూర్'

సాక్షి, సిటీబ్యూరో: నగరాలలో తమ కార్యకలాపాలను ఈ సంవత్సరం చివరి కల్లా 300కు పైగా విస్తరించనున్నామని ప్యూర్ ఈవీ కో–ఫౌండర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రోహిత్ వదేరా తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో 'హ్యాపీ విత్ ప్యూర్' పేరిట ప్రచారాన్ని ప్రారంభించారు. అందుబాటు ధరలో ఉన్న విద్యుత్ మోటర్‌సైకిల్‌గా ఎకోడ్రిఫ్ట్‌కు 5వేలకు పైగా బుకింగ్స్ అందుకున్నామని తెలిపారు. ఉత్పత్తుల పోర్ట్ ఫోలియోను కూడా విస్తరిస్తున్నామన్నారు.

పర్వత్‌నగర్ గుట్టపై డ్రైనేజీ లైన్ల నిర్మాణానికి శ్రీకారం


డ్రైనేజీ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లోని గుట్టపైన పాత డ్రైనేజీ లైన్ స్థానంలో నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు కార్పొరేటర్ సబిహా బేగం పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రవికుమార్, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ మూర్తి, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జాహెద్ షరీఫ్ బాబా, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, సుంకన్న, రాజు, శేఖర్, విష్ణు, రామయాదవ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు శిరీష

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీలోని రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. 3వ తరగతి చదువుతున్న కె. వెంకటనిహాల్ 'సీవీ రామన్ యంగ్ జీనియస్' జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి రూ.5వేలు నగదు బహుమతి గెలుచుకున్నాడు. 9వ తరగతి విద్యార్థిని పి.ప్రలిత రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి రూ.2వేల నగదు బహుమతి గెలుచుకుంది. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శిరీష విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే చదువుతో పాటు ఇతర యాక్టివిటీసే ప్రధాన కారణమన్నారు. విద్యార్థులను మరింత పటిష్టంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

మోతీనగర్ ప్రధాన రోడ్డులో నిత్యం ప్రమాదాలు

- స్పీడ్ బ్రేకర్లు లేకపోవటంతో వేగంగా వెళ్తున్న వాహనదారులు
- ప్రమాదాల బారిన పడుతున్న పాదచారులు



మోతీనగర్ ప్రధాన రోడ్డులో స్పీడ్ బ్రేకర్స్‌లేక అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు లేకపోవటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అసలే ఆ రోడ్డు హైటెక్ సిటీ మార్గ మధ్య దారి కావటంతో రాత్రి పగలు తేడా లేకుండా రాకపోకలు సాగుతాయి. రోడ్డుకు సమీపంలోనే హోటళ్లు, ఆసుపత్రులు, వ్యాపార సముదాయాలు, కమ్యూనిటీహాలు, మినీ ఫంక్షన్‌హాల్ ఉన్నాయి. అసలే ఆ రోడ్డు ఇరుకుగా ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వివిధ పనులపై వెళ్లే వారు హడావుడిగా వెళుతుంటారు.

◆ రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ వ్యాపారులు, తోపుడు బళ్లు, వాహనాల పార్కింగ్ చేస్తున్నారు. స్పీడ్ బ్రేకర్ కూడా లేకపోవటంతో రోడ్డు దాటేటప్పుడు పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల రెండు ద్విచక్రవాహనాలు అతి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్రగాయాలై ఆస్పత్రి పాలయ్యారు. గతంలో ప్రమాదాలు జరిగినప్పుడు నామమాత్రంగా రోడ్డుకు ఇరువైపులా నివసిస్తున్న నిర్వాసితులు చిన్నచిన్న స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినా అవి భారీ వాహనాలు వెళ్లటంతో కుంచించుకుపోతున్నాయి.

◆ మోతీనగర్, బోరబండ, శ్రీరాంనగర్, రహ్మత్‌నగర్, ఎర్రగడ్డ వంటి ప్రాంతాల నుంచి ఈ రోడ్డుగుండా రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఆ రోడ్డుపై ఎప్పుడు కూడా ట్రాఫిక్ పోలీసులు కనిపించిన పాపాన పోరు. కానీ ఎవరైనా వీవీఐపీ పర్యటన ఉంటే మాత్రం అడుగడుగునా ట్రాఫిక్ పోలీసులు దర్శనమిస్తుంటారు. స్వచ్ఛందంగా కొంతమంది మోతీనగర్‌కు చెందిన వ్యాపారులు, సామాజిక కార్యకర్తలు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చినా నిబంధనలు ఒప్పుకోవని సంబంధిత అధికారులు ముందుకు రాలేదు.

◆ దీంతో స్పీడు బ్రేకర్లు వేయకపోవటంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆ రోడ్డుకు ఒకవైపు ఎస్ఆర్‌నగర్‌కు, రెండో వైపు బాలానగర్‌కు చెందిన ప్రాంతాలు కావటంతో ఎవరూ పట్టించుకోవటం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలి.


ఢీకొని పడిపోయిన వాహనదారులు

వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తాం

- బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కో–ఆర్డినేటర్ కుమార్‌యాదవ్
- ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

ఆల్విన్‌కాలనీ: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ భూదేవిహిల్స్ కాలనీలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కో–ఆర్డినేటర్ కుమార్‌యాదవ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో మంది కార్యకర్తల కృషితో బీజేపీ జెండా విరాజిల్లుతోందన్నారు. బీజేపీకి కార్యకర్తలే బలం అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం, దేశం కోసం ప్రాణాలు అర్పించడానికి సిద్ధపడి పనిచేసే నిజమైన కార్యకర్తలు ఉన్న పార్టీ కేవలం బీజేపీ ఒక్కటేనని పేర్కొన్నారు.

◆ దేశంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చి ప్రధాన మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించటం ఖాయమన్నారు.


భూదేవిహిల్స్ కాలనీలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న కుమార్‌యాదవ్, నాయకులు


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మాధవరం కాంతారావు


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు, సూర్యారావు